# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 75 శనివారం సెప్టెంబర్ 16- 2023 పేజీలు 4. వేల :4 /



# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు

# ప్రారంభించిన సీఎం జగన్.

**-17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతో అదనంగా అందుబాటులోకి వచ్చే సీట్లు 2,550.**

**-ఈ నాలుగేళ్లలో వైద్య, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం సీఎం.**

ఆంధ్ర ప్రగతి విజయనగరం సెప్టెంబర్ 15:
రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను సీఎం జగన్ ప్రారంభించారు. విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని తన చేతుల మీదుగా ప్రారంభించిన సీఎం.. అనంతరం వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. అంతేకాకుండా విజయనగరం మెడికల్ కాలేజీలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కాలేజీ భవనంలోని వివిధ విభాగాలకు సంబంధించిన గదులను పరిశీలించి ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సీఎం జగన్ ముఖాముఖి నిర్వహించార

మిగతాది 2లో...



## శ్రీశైలం దేవస్థానం

## ఈవో లవన్నకు జైలు శిక్ష

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 15:
కడప మాజీ మున్సిపల్ కమిషనర్ లవన్నకు నెల రోజులు జైలు శిక్ష, రూ.15 వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తన ఇంటిని అక్రమంగా కూల్చారంటూ కడపకు చెందిన పద్మావతి బాయీ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణకు రాగాపిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పిటిషనర్ ఇంటిని కూల్చివేసి వైఎస్ఆర్సీపీ నాయకుడి ఇంటికి రోడ్డు వేశారంటూ పిటిషన్‌లో పిటిషనర్ పేర్కొన్నారు.
ఈ పిటిషన్‌ను జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు...
అధికారులు తప్పు చేసారని నిర్ధారణ కావడంతో నెల రోజులు జైలు శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది.

## పవన్ కల్యాణ్ తో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ...




తెలుగు రాష్ట్రాల బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ జనసేనాని పనవ్ కల్యాణ్ తో భేటీ అయ్యారు. గారెత్ విన్ ఈవెన్ హైదరాబాదులోని పవన్ కల్యాణ్ నివాసానికి వచ్చేశారు. ఆయనకు పవన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఇరువురి మధ్య సామాజిక, వర్తమాన అంశాలు, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి తదితర విషయాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, బ్రిటీష్ డిప్యూటీ హై కమిషన్ రాజకీయ ఆర్థిక సలహాదారు నళిని రఘురామన్ కూడా పాల్గొన్నారు.

## హైదరాబాద్, బెంగళూరుల్లోని ఆ ఉద్యోగులందరికీ నారా లోకేశ్ థ్యాంక్స్

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను నిరసిస్తూ ఐటీ నగరాలకు ప్రసిద్ధి చెందిన బెంగళూరు, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో టెక్కీలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల నిరసన నేపథ్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఢిల్లీలో ఉన్న ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా నిరసనలో పాల్గొంటున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.చంద్రబాబుకు మద్దతుగా హైదరాబాద్, బెంగళూరు, ఇతర నగరాలు లేదా పట్టణాలలో రోడ్లపైకి వచ్చిన వేలాదిమంది ఐటీ ఉద్యోగులకు నేను అభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. బేషరతుగా మీ ప్రేమ, ఆప్యాయతలను కురిపించినందుకు మీలో ప్రతి ఒక్కరికీ మేం ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. వీరందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ముగించారు.ఏపీలో అవినీతిపరులైన పాలకులు, నీతిపరులను జైలుకు పంపుతున్నారని, స్కిల్ డెవలప్?మెంట్ ప్రాజెక్టులో ఎలాంటి స్కామ్ లేదని, ప్రభుత్వం కావాలని తప్పుడు కేసులో చంద్రబాబును ఇరికించిందని మరో ట్వీట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు

## క్రిప్టో కరెన్సీ విషయంలో దేశాలన్నీ సమష్టిగా నిర్ణయం తీసుకోవాలి

**- నిర్మలా సీతారామన్**



జీ20 సదస్సుకు భారత్ నేతృత్వం వహించడం, తీర్మానంపై ఏకగ్రీవం సాధించడం సంతృప్తిని కలిగించిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా వెల్లడించారు. శు క్రవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. జీ20 సదస్సులో చాలా అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. క్రిప్టో కరెన్సీ, గ్లోబల్ డెట్ విషయంలో అన్ని దేశాలు సమష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమష్టి నిర్ణయం వల్లే ఆశించిన ఫలితాలు వస్తాయని, ఏ దేశానికి ఆ దేశం తీసుకునే నిర్ణయాల వల్ల ఉపయోగం ఉండదని వివరించారు.అదేవిధంగా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ తదితర సంస్థల్లో సంస్కరణల అవసరం ఉందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. జీ20 సదస్సుకు ఇండియా అధ్యక్షత వహించడం, సదస్సును విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ ముందుచూపు చాలా ఉందన్నారు. ప్రధాని మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేసి, ఆయన సలహాలు, సూచనలతో సదస్సును సక్సెస్ చేసుకున్నామని మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.

## తెలంగాణలో ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం కేసీఆర్

**- వర్చువల్ విధానంలో కొత్త వైద్య కళాశాలల ప్రారంభం**

**- అందుబాటులోకి రానున్న 900 మెడికల్ సీట్లు**

**- వచ్చే ఏడాది మరో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తామన్న సీఎం కేసీఆర్**

**- తెలంగాణ వైట్ కోట్ డాక్టర్లు దేశానికే కీలకంగా మారతారని వెల్లడి**

తెలంగాణలో నూతన వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ ఇవాళ ప్రారంభించారు. ఏకకాలంలో 9 మెడికల్ కాలేజీలను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కరీంనగర్, జనగాం, నిర్మల్, కామారెడ్డి, ఆసిఫాబాద్, సిరిసిల్ల, ఖమ్మం, వికారాబాద్, భూపాలపల్లిలో ఈ మెడికల్ కాలేజీలు నెలకొల్పారు. ఈ కాలేజీల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 900 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్త కాలేజీలతో కలిపి తెలంగాణలో మెడికల్ కాలేజీల సంఖ్య 29కి చేరింది. ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, ఇది చాలా గొప్ప సన్నివేశం అని, ఆత్మతృప్తికి సంబంధించిన విషయమని అన్నారు. పరిపాలన చేతకాదు అంటూ హేళనలను ఎదుర్కొన్న పరిస్థితి నుంచి ఇవాళ ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకునే దశకు ఎదిగామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి మరో 8 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తామని, అందుకు కేబినెట్ ఆమోదం కూడా లభించిందని కేసీఆర్ వివరించారు. నూతన రాష్ట్రం వచ్చినప్పుడు తెలంగాణలో 2,850 మెడికల్ సీట్లు ఉంటే, ఇప్పుడు 8,515 సీట్లు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వైద్య శాఖ మంత్రిని, కార్యదర్శిని అభినందిస్తున్నానని తెలిపారు. తెలంగాణలోని అన్ని మెడికల్ కాలేజీల ద్వారా ఏడాదికి పదివేల మంది వైద్యులను తయారు చేయబోతున్నామని పేర్కొన్నారు. మనిషి ఆరోగ్యానికి తెల్ల రక్త కణాలు ఎంతో ముఖ్యమని, అలాగే రాష్ట్ర వైద్య రంగానికే కాకుండా, దేశ వైద్య రంగానికి కూడా తెలంగాణ ఉత్పత్తి



# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం జగన్.

స్వాతంత్ర్యం వచ్చాక మన ఏపీలో కేవలం 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, ఈ నాలుగేళ్లలో మన ప్రభుత్వం 17 మెడకల్ కాలేజీలు ప్రారంభించేందుకు ప్రణాళిక చేశామని, అందుకోసం రూ. 8,480 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఐదు కాలేజీలు ప్రారంభించటం సంతోషంగా ఉందని, వచ్చే ఏడాది మరో 5 కాలేజీలను ప్రారంభిస్తామని, ఆ మరుసటి ఏడాది మరో 7 కాలేజీలు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్ంగోల ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్నది తన అభిలాష అని అందుకు అనుగుణంగా పని చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న మెడికల్ కాలేజీలలో 2,185 సిట్లు ఉన్నాయని, కొత్త కాలేజీల రాకతో 4,735కి సీట్ల సంఖ్య చేరిందని సీఎం తెలిపారు. అంతేకాకుండా మలో18 నర్సింగ్ కాలేజీలను కూడా అందుబాటుకి తీసుకువస్తున్నట్లు సీఎం వెల్లడించారు. అంతేకాకుండా ఈ కాలేజీల ద్వారా పీజీ మెడికల్ సీట్ల సంఖ్యను నాలుగేళ్లలో 966 నుంచి 1,767కి పెంచామని తెలిపారు. మన విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలను మెరుగుపరిచేందుకే పని చేస్తున్నామని ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఈ సమాజంలో ఒక మంచి డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకుని సేవ చేయాలనే తన ఆకాంక్షను తెలిపారు.

ఈ నాలుగేళ్లలో వైద్య రంగంలో విప్లవాత్మకమార్పులు తీసుకువచ్చాం.

నాలుగేళ్లలో ఏకంగా దాదాపు 53 వేలకు పైగా వైద్య పోస్టుల భర్తీ చేశామని సీఎం పేర్కొన్నారు. ఎప్పటి ఖాళీలు అప్పుడే యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడుతున్నామని ఇందుకోసమే ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ బోర్డ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతో పాటు నాడు%--%నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులకు జవసత్వాలు చేసినట్లు సీఎం చెప్పారు. గ్రామాల్లో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు చేశామని, 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులతో సొంత ఊళ్లలోనే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్న ప్రభుత్వం మనదే అని అన్నారు. నెలకు రెండుసార్లు గ్రామాలకు పీహెచ్‌సీ వైద్యులు వెళ్తారని దీని ద్వారా రానున్న 6 నెలల్లో పేదలకు మంచి వైద్యం అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మారతామని అన్నారు. గ్రామస్థాయిలో ఆశా వర్కర్ల ద్వారా సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలు కలిగిన మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నమని, టీడీపీ హయాంలో నిర్వీర్యమైన ఆరోగ్యశ్రీ బలోపేతం చేశాని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్లు 1,059 నుంచి ఏకంగా 3,257కి పెంచామన్నారు. 40 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కోసం రూ.8 వేల కోట్ల వెచ్చించామని చెప్పారు. తాజాగా ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి పేద వాడికి రూ.1 ఖర్చు లేకుండా పరీక్షలు చేసి చికిత్స అందిస్తామని తెలిపారు. గతంలో జగనన్న సురక్ష ద్వారా 93 లక్షల డాక్యుమెంట్స్ ఇచ్చామని పేదల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరాతో విశ్రాంతి సమయంలో జీవన భృతి చెల్లిస్తున్నామని, ఇప్పటివరకూ 17.25 లక్షల మందికి రూ.1,074.69 కోట్లు ప్రభుత్వం అందించిందని అన్నారు. 108, 104 వాహనాలు సంఖ్యను కూడా పెంచినట్లు వెల్లడించారు

## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

**- 3వ రోజు దీక్షల్లో పాల్గొన్న బిసి సంఘ నాయకులు**

**- దీక్షలకు సంఘీభావం తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి ఫరూక్, ఎవి**

**- చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబరు 15:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 3వ రోజు శుక్రవారం బిసి సంఘ నాయకులు, బిసిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం బిసి డిక్లరేషన్ ఏర్పాటు చేస్తూ బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి ఫరూక్, టిడిపి సీనియర్ నాయకుడు ఎవి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా నంద్యాలలో అర్ధరాత్రి పూట అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్లో ఎటువంటి కుంభకోణం జరగలేదని సాక్షాత్తు అప్పటి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పివి రమేష్ చెప్పినా ప్రభుత్వం కావాలనే చంద్రబాబును ఇరకాటంలో పెట్టేందుకే తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్టులు నిరసిస్తూ ప్రజలు రోడ్లపైకి వచ్చారని, అప్పటి స్కిల్ డెవలప్ మెంట్ లో ఉపాధి పొందిన ఎందరో ఐటి ఉద్యోగులు నేడు హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడలో ధర్నా చేస్తున్నారని, ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని, క్షేమంగా రావాలని నంద్యాల పట్టణంలోని ఆల్-ఫుర?న్ మసీదు నందు నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్, మాజీ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనియర్ ఖలీల్, మైనారిటీ నాయకులు, ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ఈ రోజు దీక్షల్లో బిసి సంఘ నాయకులు బోయ రామకృష్ణ,గోవింద్ నాయుడు,సురేష్ కుమార్,చిలకల సుబ్బారాయుడు,చిలకల చిన్నయ్య, మంజుల సుబ్బారాయుడు,సంజీవ రాయుడు,పిల్లి వెంకట్,దూదేకుల దస్తగిరి,బొప్పా బాలుడు,వెంకట నాయుడు,ధనుంజేయు,వెంకటేశ్వర్లు,మినిగే లక్ష్మయ్య,గిరిష్,చలపతి,బాలయ్య,చిందే నాగ సురేంద్ర,నాగరాజు,కాలే నాగేశ్వర్ రావు,కుప్పల బలస్వామి,సంపాంగి రామకృష్ణ,బోయ నాగరాజు మరియు బిసి నాయకులు భారీఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం దీక్షలను నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.



## మాజీ సీఎం చంద్రబాబు కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసిన టిడిపి నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని దుష్ట శక్తుల బారి నుండి క్షేమంగా బయటకు రావాలని పవిత్ర శుక్రవారం నమాజ్ అనంతరం నంద్యాల పట్టణంలోని ఆల్-ఫుర?న్ మసీదు నందు ప్రత్యేక (దువా) కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలానా పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్ మాజీ శాసన సభ సభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి. ఏవి.సుబ్బారెడ్డి.గారు జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లు సామాజిక బాధ్యతపై దృష్టి సారించాలి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబరు 15:
ఇంజనీర్లు సామాజిక బాధ్యత పై దృష్టి సారించాలని ఎస్సార్ బీసీ ఇంజనీరు అమృతసాగర్ అన్నారు. ప్రముఖ సివిల్ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. సివిల్ విభాగం ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన బహుళ కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉండడానికి ఇంజనీర్ల ప్రతిభ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతపై దృష్టి సావించాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు నేటి సామాజిక పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లు ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి ఉందన్నారు. మానవాళికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ నిరోధంపై సివిల్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఈ సందర్భంగా దేశంలో మోక్షగుండం చేపట్టిన నిర్మాణాలు ప్రాజెక్టులు తదితర వాటిపై వివరించారు. గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు కృష్ణంరాజు, నాగకిరణ్, రాజారాం, మధు, విద్యార్థులు పాల్గొన్నారు. ఘనంగా మోక్షగుండం జయంతి వేడుకలుబీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు శాంతిరం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోక్షగుండం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు శేషయ్య, వీరేష్, నీరజ, మల్లి, రమా, ఫరూక్ పాల్గొన్నారు. ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మోక్షగుండం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్జీఎం కళాశాలలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి

## రాష్ట్ర ప్రభుత్వ కక్షపూరిత విధానాలను వ్యతిరేకించండి.

**- సిపిఐ ఆధ్వర్యంలో 17వ తేదీన నిర్వహించు రౌండ్ టెబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:
రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలపై పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని కక్షపూరిత విధానాలకు వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 17వ తేదీన స్థానిక సిపిఐ కార్యాలయంలో జరుగు వామపక్ష అఖిలపక్ష పార్టీల తో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించు రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు .

పట్టణంలోని సిపిఐ కాలనీ (స్వామి రెడ్డి భవన్) నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ పట్టణ సహాయ కార్యదర్శి జి. సోమన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. సుబ్బరాయుడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. సిపిఐ నాయకులు మదిలేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వము పోలీస్ వ్యవస్థ అడ్డుపెట్టుకొని ప్రజా సామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రభుత్వ వ్యతిరేకంగా మాట్లాడిన నిరసనలు తెలిపిన ఆందోళన నిర్వహించిన వారిపై పోలీసులతో అక్రమంగా అరెస్టు చేస్తూ గృహనిర్బంధాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యాలు చేస్తున్నాడని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించు రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలుగుదేశం. కాంగ్రెస్. జనసేన. పార్టీలతో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 15:
వైద్య విద్యా రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ఖచ్చితమైన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ప్రారంభిస్తున్న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మెడికల్ కళాశాలలోని లెక్చరర్ గ్యాలరీలో వర్చువల్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, నంద్యాల ఎంపి.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే వుండేవని...ఈ నాలుగేళ్లలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మరో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి... నేడు 5 కాలేజీలు ప్రారంభించడం చారిత్రాత్మక విషయమన్నారు.






గతంలో ఎవరూ ఆలోచన చేయని విధంగా సి.యం ముందు ఆలోచనతో వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యశ్రీ తో పాటు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో కనివినీ ఎరుగని రీతిలో ఖాళీలన్నీ భర్తీ చేశామని మంత్రి వివరించారు.

జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణం కోర్టు సమస్యలు, అడ్డంకులు, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో అతి తక్కువ కాలంలోనే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో 52 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన నంద్యాల మెడికల్ కాలేజీ చారిత్రక కట్టడంగా నిలిచిపోనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన అన్ని కాలేజీలు రెండున్నర ఏళ్ల నుండి నిర్మాణ పనులు ప్రారంభమైతే నంద్యాల మెడికల్ కాలేజీ మాత్రం శంకుస్థాపన చేసిన ఏడాది లోపే నిర్మాణం పూర్తి చేసుకుని వైద్య విద్యార్థుల అడ్మిషన్లు జరిగి క్లాసులు జరుగుతున్నాయన్నారు.

స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల ప్రారంభ నేపథ్యంలో జిల్లా ప్రజల కల నెరవేర్చారని తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కోర్టు కేసులు, ఆక్షేపణలు ఉన్నప్పటికీ తొలగించుకుని మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కూడా 300 పడకల నుంచి 500 పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

నంద్యాల ఎంపి.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డిలు మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంపై మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సరళ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం.

## - బీఎస్పీ పార్టీ స్వాములు

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 15:
రైతులకు న్యాయం జరిగే వరకూ బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని బిఎస్పి పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు జనసేన మండల నాయకులు రామన్న బిసి సంఘం నాయకులు మురళి సేవా భారతి వై ఆర్ డి ఎస్ అధ్యక్షులు షర్ఫుద్దీన్ అలీ అన్నారు శుక్రవారం నందికొట్కూరు తాలూకా పాములపాడు మండల కేంద్రానికి చెందిన హైవే రోడ్డు కు భూములు కోల్పోయిన రైతులతో సమావేశ మై మండల తాసిల్దార్ గారికి వినతిపత్రం అందిస్తూ వారు మాట్లాడుతూ పేదలకు, రైతుల శ్రేయస్సుకోసం యూపీఏ ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ చట్ట ప్రకారం ప్రభుత్వ అవసరాలకు 70 శాతం రైతుల ఆమోదం పొందాలని, ప్రవేటు సంస్థల ప్రయోజనాల కోసం భూములు సేకరిస్తే 80 శాతం ప్రజల ఆమోదం పొందిన తర్వాత గ్రామ సభల్లో ప్రజల ఆమోదానికి పెట్టి వారు ఆమోదం పొందిన తర్వాత మాత్రమే భూములు సేకరించాలని చట్టంలో ఉన్న చట్టానికి విరుద్ధంగా నేడు పాలకులు ,అధికారులు పాములపాడు మండల కేంద్రానికి చెందిన మహిళ లైన జ్యోతి నాగమణి లకు నేషనల్ హైవే అధికారులు మండల రెవెన్యూ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వారి ఇంటిని పడగొడతామని అనడం ఎంతవరకు సమంజసం .అదే సందర్భంలో 2018 అవార్డు ప్రకారం ఒక సెంటు పోయిందని రైతులకు చెప్పి 2023 అవార్డు ప్రకారం మూడు సెంట్లు నాలుగు సెంట్లు 10 సెంట్లు కూడా రైతులు నష్టపోయారని రైతుల ఆమోదం లేకుండా రైతులు చేసినటువంటి పంటలను దౌర్జన్యంగా తొలగించడం సబబు కాదని ,2013 భూ సేకరణ చట్ట ప్రకారం మార్కెట్ రేట్ కన్నా నాలుగు అంతలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని , భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లో ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు, ఈ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వం అధికారులు ముందుకెళితే ఆందోళన చేపడుతామని వారి హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# హంద్రీనీవా కాలువ ద్వారా చెరువుల నింపే పనులు పూర్తికాకుండానే ప్రారంభ మా ?

-అసంపూర్తిగా ఉన్న ప్యాపిలి మండలం నాన్ చెరువును,గుడిపాడు చెరువు ను పరిశీలిస్తున్న సిపిఐ బృందం




ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 15:
గత ప్రభుత్వం డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు 108 చెరువులు నింపుతానని చెప్పి 225 కోట్లు కోయా కంపెనీ అప్పజెప్పి కేవలం 18 కోట్ల రూపాయలు మాత్రమే పనులు చేశారు. 2019 నుంచి ఇప్పటివరకు 185 కోట్లు ఖర్చు చేసి 68 చెరువుల నింపుతామని ఈనెల 19న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను ప్రకటించడం జరిగింది. కానీ పైప్ లైన్ కూడా పూర్తి కాకుండా పోవడంతో అసంపూర్తిగా ప్రారంభించడం హాస్యాస్పదంగా ఉందన్నా సిపిఐ ప్యాపిలి మండలంలో 14 చెరువులు ఏ ఒక్క చెరువు కూడా పనులు పూర్తి చేయలేదు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పనులు కాకపోయినా ముఖ్యమంత్రి మెప్పు పొందడానికి సీఎంతో ప్రారంభించడం! రైతాంగాన్ని మోసం చేయడమని సిపిఐ నాయకులు ఆరోపణ చెరువులు నింపిన తర్వాతనే సీఎం ప్రారంభించాలి సిపిఐ డిమాండ్. ప్యాపిలి మండలం పూర్తికాని చెరువులు పరిశీలిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ మోటా.రాముడు ప్యాపిలి మండల సిపిఐ కార్యదర్శి పి. వెంకటేష్ డోన్ మండల సిపిఐ కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి నారాయణ, ప్యాపిలి పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ కేశవ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 15:
మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఎంఎస్పి మరియు ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు చిలక రాబిన్సన్ మాట్లాడుతూ... ఈనెల 18వ. తేదీ నుండి 22వ. తేదీ వరకు జరుగుతున్న అత్యవసర పార్లమెంటరీ సమావేశాలలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు. పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి అండ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ భాషపోగుల దరగయ్య మాదిగ, జిల్లా నాయకులు తప్పట నాగశేషులు మాదిగ, నాగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జి మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చిన్న వెంకటరమణ మాదిగ, కార్యదర్శి, శాబోలు, రామారావు మాదిగ, ఎం ఎస్ పి మండల అధికారి ప్రతినిధి దేవ సహాయంమాదిగ, ఎంఎస్పి మండల ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజుల మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పుల్లయ్య మాదిగ, కో కన్వీనర్ శ్యాం మాదిగ, రమేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల నాయకులు, నాగ శేషు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు వంశీ, హర్ష , మల్లికార్జున మాదిగలు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడి అరెస్ట్‌పై ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల స్పందన



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇరోమ్ షర్మిల స్పందించారు. పదహారేళ్ల పాటు జైలుశిక్షను, గృహనిర్బంధాన్ని ఎదుర్కొంటున్న తనకు రాజకీయ ఖైదీల పట్ల సానుభూతి ఉందన్నారు. చంద్రబాబునాయుడు ఒక దార్శనికత కలిగిన ప్రజానాయకుడిగా ఎంతో ఖ్యాతి గడించారన్నారు. అలాంటి చంద్రబాబును అక్రమంగా నిర్బంధించడాన్ని తాను ఖండిస్తున్నానని, ఈ చర్యను అందరూ ఖండించాల్సిందే అన్నారు. ఒకవేళ దేశవ్యాప్తంగా రాజకీయ నేతల అవినీతికి వ్యతిరేకంగా సహేతుకమైన దర్యాప్తు జరిగితే ఈడీ ఇంత వరకు ఒక్క బీజేపీ నాయకుడిపై కూడా నేరం ఎందుకు మోపలేదో చెప్పాలన్నారు. ఇదంతా తన రాజకీయ ప్రత్యర్థులను నిర్వీర్యం చేసేందుకు ప్రధాని మోదీనే చేస్తున్నారని స్పష్టమవుతోందన్నారు.ముఖ్య నేతలను అలా అవినీతి ముద్రవేసి అణచివేయకూడదన్నారు. ఒకరిద్దరు మాత్రమే కాదని, ఎంతోమంది రాజకీయ ఖైదీలుగా ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారన్నారు. ప్రజాస్వామ్యం, మానవహక్కులను గౌరవించి ప్రధాని మోదీ వారందర్నీ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు

# ఉన్న నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోండి.

## -రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించండి. - జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 15:
జలాశయం నుండి లభ్యమైన నీటి వనరులను సక్రమంగా వినియోగించుకుని ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా సంబంధిత జల వనరుల శాఖ ఇంజనీరింగ్, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అధ్యక్షతన జిల్లా సాగునీటి మరియు వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, డిఆర్ఓ పుల్లయ్య, జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం ఉన్న 855 అడుగుల నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని రైతులు వేసుకున్న పంటలను కాపాడుకోవాలన్నారు. రైతులు వరి వేయకుండా సంబంధిత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని ఇరిగేషన్, వ్యవసాయ అధికారులను మంత్రి ఆదేశించారు. కేసీ కెనాల్ కింద ఇప్పుడు కూడా రైతులు నాట్లు వేసుకుంటున్నారని... సాగునీటి కాలువలకు నీళ్లు ఇచ్చే యధార్థ స్థితిని రైతులకు వివరించి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ పరిధిలోని వ్యవసాయ బోర్డుల ద్వారా ప్రత్యేక డ్రైవ్ పెట్టి రైతులకు తెలియజేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ నీటి వనరుల లభ్యతను బట్టి సాగునీటి కాలువలకు కాలుక్యులేషన్ ప్రకారం నీటిని విడుదల చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ అధికారుల ద్వారా రెండు రోజుల్లో గ్రామ గ్రామాన దండోరా వేయించి రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. గడివేముల మండలం పారుమంచాల గ్రామంలో దేవాదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు సిసిఆర్ కారుల జారీకి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించారు.
ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్ కు రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని సూచించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలను ప్రత్యామ్నాయ పంటలుగా వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ మాట్లాడుతూ కేసీ కెనాల్ కు వారబంధీ పద్ధతిన నీటిని సరఫరా చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని సూచించారు. టీరా, కావేరీ సీడ్స్ నకిలీ విత్తన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ భూములు, దేవాదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు రైతు భరోసా, పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గోరుకల్లు, అవుకు రిజర్వాయర్ లకు నీటితో నింపాలన్నారు.
జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 25 వేల ఎకరాల్లో రైతులు మిరప పంట సాగు చేశారని... నాసిరకం విత్తనాల వల్ల పంట నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఉద్యాన, ఆర్ఎఆర్ఎస్ అధికారులు సంయుక్తంగా పంటను పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలన్నారు. విత్తనాలు పంపిణీ చేసిన సంబంధిత నర్సరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందు జల వనరుల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను సమావేశపు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీర్లు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డు 2023 పొందిన జమలాపురం సురేష్ బాబు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 15:
నవ సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయ పాత్ర చాలా కీలకమైంది అటువంటి ఉపాధ్యాయ పాత్రకే వన్నెతెచ్చిన ఉపాధ్యాయులు జమలాపురం సురేష్ బాబు, సయ్యద్ బాషా హుసేన్,ఎస్పి రసూల్ మన నంద్యాల వాసులు అవ్వడం గర్వకారణం.సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డుకు మూడు వేలమంది ఉపాధ్యాయ అభ్యర్థులు అప్లై చేసుకోగా వారిలో 379 మందిని ఎంపిక చేశారు.వీరు ముగ్గురు గత 15 సంవత్సరాలగా ప్రైవేటు పాఠశాలలో జమలాపురం సురేష్ బాబు, మరియు సయ్యద్ బాషా హుసేన్ హింది ఉపాధ్యాయులుగా మరియు రసూల్ భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడుగా అత్యుత్తమ సేవలందిస్తున్నందుకుగాను అవార్డుకు ఎంపిక చేసామని ఆ సంస్థ వారు తెలియజేయడం జరిగింది. నేటి కాలంలో విద్యార్థులకు తరగతికి బోధన మాత్రమే సరిపెట్టక "డూయింగ్ బై లర్నింగ్"అనే అంశం ద్వారా విద్యా బోధన చేస్తూ విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి ఒక సెల్యూట్ చేద్దాం.సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డును 10. 9. 2023న కెనడి స్కూల్ నెక్ట్స్ జెన్ ఇంటర్నేషనల్ పాఠశాల లో గుంటూరు పట్టణం నందు మన నంద్యాల ఉపాధ్యాయులు అందుకోవడం జరిగింది.



# సిఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష.

## -పలు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 15:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19 వ తేదీ డోన్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సియం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఎఎస్ పి వెంకతరాముడుతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డోన్ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులు పక్కాగా పూర్తి చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశం, బహిరంగ సభా ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. సభా వేదిక ప్రాంతంలో ప్రాపర్ గా త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డోన్



మున్సిపల్ కమిషనర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ వెంకటరమణ డిసిహెచ్ఎస్ జఫ్రుల్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి, సంబంధిత మండలాల తాసిల్దారులు, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. -డిఆర్ఓ పుల్లయ్య

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 15:
ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఉద్యోగుల గ్రీవెన్స్ డేలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి వివిధ కార్యాలయాల సిబ్బంది నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగుల్లో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ ఉత్తర్వుల నెం.1233 లోని ఆదేశాల మేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.
జిల్లాలో వివిధ శాఖల నుంచి 13 మంది ఉద్యోగులు తమ సమస్యలపై డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించుకున్నారు వాటిలో కొన్ని....
1) నంద్యాల జిల్లాలో పీ హెచ్ సీ లలో విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ మరియు ఎస్ఎడబ్ల్యూ ల షిఫ్ట్ డ్యూటిలు 143 జీఓ ప్రకారం వర్తింప చేస్తూ జాబ్ కార్డులు ఇవ్వాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్ యూనియన్ డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) నంద్యాల జిల్లా పరిధిలోని వివిధ మండలాలలో పని చేస్తున్న విఆర్ఎ, బిఎల్ఓలతో డ్యూటీలు చేయించరాదని, జీతాల బిల్లులు ఆలస్యం చేయకుండా ఒకటవ తేదీన జీతం తీసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)నంద్యాల జిల్లా డోన్ మండలానికి చెందిన ఉసేన్ డోన్ ఆర్టీసీ డిపో నందు అసిస్టెంట్ మెకానిక్ గా విధులు నిర్వహిస్తున్నానని.. నాకు కుడిచెయ్యి



మణికట్టు మరియు ఎడమ చేయి బుజం దగ్గర ఎముకలు అరిగి రెండు చేతులు సరిగా పని చేయడం లేదని ఇందుకు సంబంధించి డాక్టర్ సర్టిఫికేట్ ఉందని... జిల్లాలోని ఏ డిపో నందైన గైడ్ గా పని చేయుటకు అనుమతించ వలసినదిగా కోరుతూ డిఆర్ఓకు దరఖాస్తు సమర్పించుకున్నారు.



# సిరివెళ్ల ఆసుపత్రిలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 15:
శిరివేళ్ళ ఆసుపత్రి నందు బదిలీపై వెళ్లిన నలుగురు సిబ్బందికి శుక్రవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు స్థానిక వైద్యులు మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన సిబ్బంది చేసిన సేవలను వైద్యాధికారులు మరియు సిహెచ్ఓ స్థానిక సిబ్బంది కొనియాడారు పిహెచ్.సి.లో వారు లేని లోటు తీరనిదని మంచి టీం వెళ్లిపోవడం విచారకరమని అయినా బదిలీలు తప్పనిసరి అని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని వారికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. బదిలీపై వెళ్లిన ఎల్ టి సర్వర్ భాష సూపర్వైజర్లుఏ . లక్ష్మీదేవి మరియు కే లక్ష్మీదేవి అనూరాధ ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ .కావ్య సి.హెచ్.ఓ రామ్మోహన్ రెడ్డి స్టేట్ ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులు రఘు మరియు జిల్లా అధ్యక్షులు సతీష ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తదనంతరము సన్మాన గ్రహీతలు వైద్యాధికారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 15:
ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వము, వెంటనే పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి. మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎంఎస్పి జిల్లా నాయకుడు గోష్పాతుల నరసింహుడు మాదిగ. ఎంఎస్పి మండల నాయకుడు. వెంకటసుబ్బయ్య మాదిగ ఆధ్వర్యంలో చేపట్టడమైనది. ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్... పూల వెంకట సుబ్బన్న మాదిగ. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది. గతంలో బిజెపి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి ఎనిమిది సంవత్సరాలు దాటిన, ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తే మాన్యశ్రీ. మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ..అలాగే మాదిగ, మాదిగ ఉపకులాలకు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అత్యవసర.పార్లమెంటు సమావేశాల్లో పెట్టి చట్టబద్ధత చేసి, ఇచ్చిన మాటను,నిలబెట్టుకోవాలని హెచ్చరిస్తున్నాం.. ఈ రిలే దీక్షలో పాల్గొన్నవారు. ఎమ్మార్పిఎస్ఎంఎస్ఎఫ్ నాయకులు... ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి గోష్పాత్తుల సర్వయ్య మాదిగ. ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు ఈ. శివకుమార్ మాదిగ. ఎమ్మార్పిఎస్ మండల నాయకులు.గడ్డం.నాగేశ్వరావు మాదిగ.. మాదిగ యువసేన మండల అధ్యక్షుడు. బాలిగాళ్ళ ఈశ్వరయ్య మాదిగ. ఎమ్మార్పిఎస్ మండల నాయకులు.రవి కృష్ణ మాదిగ మురళి మాదిగ. రాజేష్ మాదిగ. రాముడు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

